**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.07.01.2019.**

# కోతముక్క కేసులో 14 మంది నిందితులకు జరిమానా విధించిన న్యాయస్థానం

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని నున్న పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.338/2018 సెక్షన్ 3 మరియు 4 ఎ.పి గేమింగ్ యాక్ట్ కేసులో** నిందితులైన విజయవాడకు చెందిన 1) నగిడి దుర్గారావు(46), 2) పెయ్యల రాజు(35), 3) అక్కిశెట్టి వెంకటేశ్వర రావు(57), 4) రామిశెట్టి శ్రీహరి(35), 5) నరశెట్టి సాంబశివ రావు(36), 6) అన్నపురెడ్డి బాలకృష్ణా రెడ్డి(41), 7) కరణం శివ(31), 8) పూడి వెంకట రమణ(42), 9) పోతిరెడ్డి రంగా రెడ్డి(29), 10) కావూరి రామకృష్ణ(39), 11) పిలియ బగవాన్ నారాయణ(25), 12) లావేటి రమేష్(30), 13) తోట దుర్గారావు(41) మరియు 14) షేక్ ఇసాక్(35)లు ది.07.01.2019న 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున మొత్తం రూ.7,000 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో ది.11.06.2018న సాయంత్రం 4 గంటల సమయంలో నున్న గ్రామం, వికాస్ కాలేజ్ రోడ్డులో గల పెయ్యల రాజ మామిడి తోటలోని ఒక రేకుల షెడ్డులో చట్ట వ్యతిరేకమైన కోత ముక్కను ఆడుతున్నట్లు నున్న పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ టి.వి.నరేష్ కుమార్ గారికి రాబడిన సమాచారం మేరకు వారి సిబ్బందితో వెళ్ళి అక్కడ పై 14 మంది నిందితులు కోతముక్క ఆడుతున్నందున వారిని అధుపులోకి తీసుకుని వారి వద్దనుండి కొంత నగదు, సెల్‌ఫోన్‌లు, మోటారు సైకిల్స్, కారు మరియు పేక ముక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో నున్న పోలీస్ స్టేషన్ ఎస్.ఐ టి.వి నరేష్ కుమార్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితులైన పై 14 మందిని ది.11.06.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి నిందితులైన విజయవాడకు చెందిన 1) నగిడి దుర్గారావు(46), 2) పెయ్యల రాజు(35), 3) అక్కిశెట్టి వెంకటేశ్వర రావు(57), 4) రామిశెట్టి శ్రీహరి(35), 5) నరశెట్టి సాంబశివ రావు(36), 6) అన్నపురెడ్డి బాలకృష్ణా రెడ్డి(41), 7) కరణం శివ(31), 8) పూడి వెంకట రమణ(42), 9) పోతిరెడ్డి రంగా రెడ్డి(29), 10) కావూరి రామకృష్ణ(39), 11) పిలియ బగవాన్ నారాయణ(25), 12) లావేటి రమేష్(30), 13) తోట దుర్గారావు(41) మరియు 14) షేక్ ఇసాక్(35)లు న్యాయ స్థానంలో నేరం ఒప్పుకున్నందున 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి బి.పద్మ గారు ది.07.01.19న నిందితులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున మొత్తం రూ.7,000 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

---xx---